విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 05, సెప్టెంబర్ 2024

అక్రమ కట్టడాలను తొలగించాలి

విశాలాంధ్ర-యాడికి: ఎన్జీవో, క్రీడాకారులు కొనరోడ్డులోని 513 సర్వే నెంబరులోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కట్టిన నిర్మాణాలను తొలగించాలని కోరుతూ బుధవారం తహశీల్దార్ ప్రతాపరెడ్డికు వినతి పత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాల నుండి బ్యాడ్మింటన్ కోర్టు తయారు చేసుకుని స్థానిక యువత విద్యార్థులు వినియోగించుకుంటుండగా ఆ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించడమే కాకుండా నిర్మాణాలు మొదలుపెట్టి పునాదులు వేయడం జరిగిందని తెలిపారు. పంచాయితీ ఈవో, మండల సర్వేయరు ఆధ్వర్యంలో సర్వే చేయించి క్రీడాస్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని చెప్పినా ఫలితం లేదని, అలసత్వం వహిస్తున్నారని తెలిపారు. విచారించి ఈ సమస్య పరిష్కారుంచాలని కోరారు. బాడ్మింటన్ క్రీడాకారులు ప్రసాద్, వేణు, కోడి సునీల్ కుమార్, సునీల్, కోడి మణి జనార్దన్, నూర్ బాష, రవి ప్రసాద్ యువత పాల్గొన్నారు.

ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అవసరమైన సహకారాలు అందిస్తాం

విశాలాంధ్ర-అనంతపురం: ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. బుధవారం కూడేరు మండలంలోని ముద్దలాపురం గ్రామం వద్ద నున్న రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెకండరీ ప్రాసెసింగ్ సెంటర్‌లో తయారు చేసే ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన మిషనరీలు, బిస్కెట్స్, చిక్కి తదితర ఉత్పత్తుల వివరాలు, వెంటనే సిద్ధం చేసుకునే, వెంటనే తినగలిగే ఉత్పత్తుల వివరాలు, ఉత్పత్తులు ఎక్కడికి సరఫరా చేస్తారు, తదితర వివరాలను రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పండుతున్న చిరుధాన్యాలతో సెకండరీ ప్రాసెసింగ్ సెంటర్‌లో తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ చేయాలని, ఇందుకోసం అధికారులందరికీ తెలియజేసి ఉత్పత్తులను ప్రోత్సహిస్తామన్నారు. నేటి నుంచి 22వ తేదీ వరకు దులీప్ ట్రోఫీలో భాగంగా నగరంలోని ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్ లో నిర్వహించే క్రికెట్ మ్యాచ్ గ్రౌండ్‌లలో ఉత్పత్తులను అమ్మాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఏఎఫ్ ఏకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ మురళీకృష్ణ, నాబార్డు డిడిఎం అనురాధ, తహసిల్దార్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు ధరలను అదుపు చేయాలి : నియోజకవర్గ కార్యదర్శి

విశాలాంధ్ర-రాప్తాడు: మార్కెట్లో నానాటికి పెరిగిపోతున్న నిత్యావసర ధరలు తక్షణమే అదుపు చేయాలని రాప్తాడు నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని బుధవారం రాప్తాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా చేశారు. అనంతరం తహశీల్దార్ పి.విజయకుమారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ తదితర ధరలు పెరుగుతున్నాయని, చాలీచాలని వేతనం, కూలీతో ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయని విమర్శించారు. పెరిగిన ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపరచాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలనే తదితర డిమాండ్లతో పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నామన్నారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు, పేద వర్గాలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరిచి అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. సీపీఐ నాయకులు దుర్గాప్రసాద్, చలపతి, మౌలాలి, రసూల్, కృష్ణ, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుల స్థితిగతులను తెరకెక్కించిన తీరు చాలా అద్భుతం

విశాలాంధ్ర-అనంతపురం: రాయలసీమ కథగా సేద్యం సినిమా రైతుల స్థితిగతులను తెరకెక్కించిన తీరు అద్భుతమని అనంత పురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ కొనియాడారు. ఇటీవల కాలంలో రైతుల సామాజిక అంశంగా సేద్యం చిత్రం ఈనెల 6న జీఎంఎస్ గ్యాలరీ ఫిల్మ్స్ నందు విడుదల కాబోతుండగా, బుధవారం అనంతపురం నగరంలో పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ తన క్యాంపు కార్యాలయంలో సేద్యం చిత్రం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాయలసీమ కథ ఇతివృత్తంగా సేద్యం నిలుస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సామాజిక అంశాలపై మన అనంతపురం యాస భాషతో మరిన్ని చిత్రాలు రావాలని, దానికి మా వంతు ప్రోత్సాహం ఎపుడు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తనయులు దీక్షిత్, సేద్యం దర్శకులు చంద్రకాంత్ వసుపులేటి, సహ దర్శకులు చేగువేరా హరి, నటులు పసుపులేటి శ్రీనివాసులు, కరుణకర్, సుజాత, బాబా ఫకృద్దిన్, జశ్వంత్,వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారా..?

- ఫ్యాక్టరీ కాలుష్యం నుండి నష్టపోతున్న రైతులు పరిహారం అడిగితే రైతులపై దాడుల
- ఫ్యాక్టరీ నుండి రైతులకు న్యాయం జరిగేంతవరకు మా పోరాటం ఆగదు
- పరిశ్రమల నుండి పరిహార అందించాలని సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామ శివారులో ఉన్న స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలో యాజమాన్యులు జీవితాలతో చెలగాటమాడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున ఆరోపించారు. బుధవారం మండల కేంద్రమైన బొమ్మనహాల్‌లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు రైతులతో కలిసి బాధిత రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ బైఠాయించి ఆందోళన చేశారు. అనంతరం తహసిల్దార్ మునివేలుకు వినతిపత్రం అందజేశారు. ఫ్యాక్టరీల యజమానులు రైతులకు పరిహారం ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఎకరాకు రూ.2 వేల కన్నా మించకుండా పరిహారం ఇస్తున్నారని విమర్శించారు. ఫ్యాక్టరీల ద్వారా వచ్చే కాలుష్యంతో పంటలు పండడంలేదని అక్కడున్న చెట్లు గ్రామంలో ఉండే జిల్లా ప్రసిద్ధి చెందిన ఆంజనేయ స్వామి గోపురం నల్లగా మారిందన్నారు. కాలుష్యం ఎక్కువ రావడంతో పంటలు దిగుబడి రైతులు కోల్పోతున్నారన్నారు. ఫ్యాక్టరీల ద్వారా నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తీసుకెళ్లా రన్నారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే కాలుష్యంతో దాదాపు 900 ఎకరాలు పంట రైతులు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం అడిగితే రైతులపై యజమాన్యాలు దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎకరాకు రూ.30 వేల నుండి రూ.40 వేలు వరకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. యాజమాన్యంలో దిగి రాకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వదిలే ప్రసక్తి లేదని జాఫర్ హెచ్చరించారు. అధికారులు దృష్టికి తీసుకెళ్లిన న్యాయం జరగడం లేదని రైతుల విషయంలో ఎంతటికైనా పోరాటం చేస్తామని తెలిపారు. రైతులకు ఫ్యాక్టరీలో యాజమాన్యుల నుండి పరిహారం అందించాలని తాహశీల్దార్ మునివేలుకు వినతి పత్రం అందించారు. దాదాపు గంటపాటు తాహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, సీపీఐ ఉరవకొండ కార్యదర్శి మల్లికార్జున, ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున, నాయకులు దుర్గన్న హనుమంతు గౌస్‌పీరా, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు అంజి, రైతులు మల్లప్ప, రామంజి, వసుకేరి అనంతమ్మ, కాసింది, లక్ష్మి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

// సంక్షిప్త సమాచారం //

ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ సమావేశం ఏర్పాటు చేయాలి

ఏటిపి 20:

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఇరిగేషన్ అడ్వైజరి బోర్డ్ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేసి, ఆయకట్టుతో పాటు జిల్లాలో అన్ని చెరువులకు నీరు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో కోరారు. తుంగభద్ర జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం ఉన్న విషయం రాష్ట్ర ప్రభుత్వంకు తెలుసని, నిర్లక్ష్యం చేయకుండ సకాలంలో రైతులకు నీరు అందించి ఆదుకోవాలని మల్లికార్జున డిమాండ్ చేశారు. ప్రస్తుతం హెచ్ఎల్ఎల్‌సీ కెనాల్‌కు నీరు వదులుతున్న విషయం తెలిసిందే. హెచ్‌ఎల్‌సీ కింద ఉన్న రైతులు వివిధ రకాల పంటలు సాగు చేయటానికి సిద్ధమైందన్నారు. అనుకూల పరిస్థితులలో ఇంకా ఎక్కువ సాగు నీరు తెచ్చుకొని పీఏబీఆర్, ఎంపీఆర్, చాగల్లులతోపాటు జిల్లాలో అన్ని చెరువులను నింపడానికి చర్యలు చేపట్టడం ద్వారా హెచ్ఎల్సీ, పీఏబీఆర్ కుడి కాలువ ఆయకట్టుతో పాటు అన్ని చెరువుల క్రింద కూడా రైతులు పంటలు పండించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

ఏటిపి 12

అగాపే ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: స్థానిక కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో జానపాటి విజయలక్ష్మి జ్ఞాపకార్థమై ఆమె భర్త సాయి కృష్ణ, కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వారందరికి బుధవారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జానపాటి సాయి కృష్ణ, కుమారులు జానపాటి ప్రసాద్, జానపాటి బాలాజీ, జానపాటి మోహన్ వారి కోడళ్ళు, కుమార్తె అనురాధ, అల్లుడు వెంకటేష్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. అగాపే ఆశ్రమ నిర్వాహకులు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా కృతజ్ఞతలు తెలిపారు.

ఏటిపి 07:

కేజీబీవీ స్కూల్‌కు సీలింగ్ ఫ్యాన్లు వితరణ

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయానికి పాఠశాల కమిటీ చైర్మన్ పెద్దక్క నాగరాజు దంపతులు మండల విద్యాశాఖ అధికారులు నరసింహారాజు, శివప్రసాద్ ప్రిన్సిపాల్ గీత రాణి ఆధ్వర్యంలో బుధవారం 10 సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు బాగా చదువుకునే ఉత్తీర్ణులు కావాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మధు యాదవ్. కేజీబీవీ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఏటిపి 15:

చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఉరవకొండ తాహశీల్దార్ మహబూబ్ బాష, సీఐ సురేష్ బాబు సూచించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినాయక ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించే కమిటీల వారిచే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ పంచాయతీ, ఫైర్, విద్యుత్, వైద్య, రెవెన్యూ తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వినాయక ఉత్సవ విగ్రహ ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి వివరించారు. సింగిల్ విండో విధానముతో గణేష్ ఉత్సవాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, సులభతరం చేయడానికి ప్రత్యేక పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. గణేష్ ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక పోర్టల్ ద్వారానే అనుమతులు పొందాలని స్పష్టం చేశారు.

ఎంబీఏ, ఎంసీఏ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతి విశ్వవిద్యాల ఎంబీఏ, ఎంసీఏ జూలై నెలలో నిర్వహించిన పరీక్షలు రెండవ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్ సప్లిమెంటరీ, రెండవ సెమిస్టర్ (ఆర్20), (ఆర్17) సప్లిమెంటరీ, ఎంబీఏ రెండవ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్, సప్లిమెంటరీ, రెండవ సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేశారు. డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి.నాగ ప్రసాద్ నాయుడు , కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్ అడిషనల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డా.ఎం.అంకారావు, డా.ఎస్. శ్రీధర్‌లు తెలిపారు. పరీక్షా పలితాలను జేఎన్టీయూ వెబ్సైట్‌లో తెలుసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.

జ్యోతి మండల సమాఖ్య కొత్త కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - రాప్తాడు: డీఆర్డీఏ వెలుగు రాప్తాడు జ్యోతి మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు ఏపీఎం నల్లప్ప తెలిపారు. అధ్యక్షురాలుగా జన్మభూమి నగర్‌కు చెందిన కె.సుశీల, కార్యదర్శిగా ప్రసన్నాయపల్లికి చెందిన జె.స్వప్న, కోశాధికారిగా రాప్తాడుకు చెందిన ఎస్.శివలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా గాండ్లపర్తికి చెందిన మల్లేశ్వరి, సహాయ కార్యదర్శిగా మరూరు గ్రామానికి చెందిన మణిని ఎన్నుకున్నారు.

సీఐగా రామసుబ్బయ్య భాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్ద వడుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా రామ సుబ్బయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలం, గ్రామాల్లోని ప్రజలు ఇంటి, కళ్ళాలు, పొలాల పరిసరాలలో చిన్న విషయాలకే ఆవేశానికిలోనై తగాదాలు చేసుకోవద్దని, శాంతియుతంగా జీవించాలని ప్రజలకు సూచించారు. పాత కక్షలు మనస్సులో ఉంచుకొని గొడవలు పడొద్దన్నారు.

వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోండి

విశాలాంధ్ర-యాడికి: వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ఈరన్న అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సీఐ ఈరన్న యాడికి పట్టణంలో వినాయక చవితి పండుగ ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయు వారితో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. వినాయక మండపాల దగ్గర భక్తి పాటలు మాత్రమే పెట్టుకోవాలని సూచించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

జల జీవన్ మిషన్ సర్వే పరిశీలన

విశాలాంధ్ర- ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో ఐదు సచివాలయాల పరిధిలో జరుగుతున్న జల జీవన మిషన్ సర్వేను బుధవారం ఉరవ కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనజీవన్ మిషన్ పల్స్ సర్వేను త్వరితగతంగా వేగవంతంగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విరాళాల సేకరణ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: స్థానిక ఎస్ వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం విరాళాల సేకరణకు శ్రీకరం చుట్టారు. కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది సౌజన్యంతో వరద బాధితులకు ఆర్థిక సహాయం చేయాలని తలపెట్టిన కార్యక్రమం మొదటిరోజు ఆర్డీవో రాణిసుస్మిత ద్వారా కార్యక్రమం చేపట్టారు. వరద బాధితుల కోసం నేటి నుంచి వారం పది రోజులపాటు విరాళాల సేకరణ నిర్వహిస్తామనిమానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ సహకార సహాయ సహకారాలు అందించాలన్నారు.

జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు

విశాలాంధ్ర-యాడికి: కస్తూర్బా బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో బుధవారం తాడిపత్రి డివిజన్ జీపీఎంవోవో మధుసూదనరాజు 39వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలంలో భాగంగా జిల్లా జిల్లా కలెక్టర్, జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు నేత్రదాన అవగాహనా కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం 238 మంది విద్యార్థినులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 36 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. వారికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అందిస్తామన్నారు. విద్యార్థులందరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ కె.నిర్మల, పి.మహేశ్వరి, జె.సంధ్య, ఏఎన్ఎం కె.లక్ష్మీ నారాయణమ్మ, తదితర ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు చేయూత నిద్దాం

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా స్థాయి పర్యవేక్షణ కోరం సమావేశం రైతు ఉత్పత్తిదారుల సంస్థల కొరకు ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సహాయానికి సహకరించి రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు సంపూర్ణమైన సహకారం అందించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లాలోని అగ్రికల్చర్, హార్టికల్చర్, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, ఫిషరీస్, హ్యాండ్లూమ్, రైతు ఉత్పత్తి దారుల సంస్థలు, ఆర్డీటీ సంస్థ, రెడ్స్ సంస్థ, కార్డ్ సంస్థ తదితర ఎఫ్‌పీవో కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉత్పత్తిదారుల సంఘాల సేవలు అభినందనీయకమైందన్నారు. నాబార్డ్ అధికారులను ఈ సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక తయారుచేసి పంపాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ శాఖలైన అగ్రికల్చర్ హార్టికల్చర్, ఉద్యానవన, మార్కెటింగ్ కో-ఆపరేటివ్ ఫిషరీస్ హ్యాండ్లూమ్ తదితర శాఖలవారు ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సహాయానికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ, జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ, హార్టికల్చర్ డీడీ నరసింహారావు, నాబార్డ్ డీడీఎం అనురాధ, ఏడీ మార్కెటింగ్ చౌదరి, ఎల్‌డీసీవో అరుణ కుమారి, మత్స్యశాఖ అధికారులు, ఎల్‌డీఎం.నర్సింగరావు, ఆర్డీటి సంస్థ తరపున మురళి, రెడ్స్ సంస్థ భానూజ, కార్డ్ సంస్థ నిర్మల, ఎఫ్‌బీఓలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవన నిర్మాణ స్థలం

అన్యాక్రాంతంపై పీడీ విచారణ

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజకవర్గం రూపానాయక తండా గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం అన్యాక్రాంతమైందని గ్రామంలోని కొంతమంది వార్డు సభ్యులు శిశు సంక్షేమ శాఖ పీడీ శ్రీదేవికి ఫిర్యాదు చేశారు. దీనిపై ఆమె బుధవారం గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కొంతమంది వార్డు సభ్యులు మాట్లాడుతూ గతంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎవరి అనుమతి లేకుండానే 2020లో అప్పటి స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి కూల్చివేశారని కూల్చిన భవనానికి సంబంధించిన సామాగ్రిని సైతం కొంతమంది వ్యక్తులు తీసుకెళ్లారని, మరమ్మతులు చేసి ఉంటే సరిపోయే బిల్డింగ్ ని కూల్చి వేశారని ఫిర్యాదు చేశారు. పీడీ స్పందిస్తూ అంగన్వాడి భవనాన్ని ఎవరి అనుమతితో కూల్చి వేశారు, కూల్చిన ప్రాంతంలో ఉన్న స్థలం ఎవరు అన్యాక్రాంతం చేశారు, తదితర అంశాలన్నింటినీ ఆమె విచారణ చేపట్టారు. ఈ విషయంలో తప్పులు జరిగి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని పీడీ హామీ ఇచ్చారు. ఈ విచారణలో గ్రామానికి చెందిన బంజారా సంఘం నాయకులు ఎస్కే కేశవ నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు తులసీదాస్ నాయక్ తది తరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాదే తమ లక్ష్యం : ఎమ్మెల్యే

నెల జీతం విరాళంగా ప్రకటించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: నియోజకవర్గ పరిధిలోని యువతి యువకులకు స్వయం ఉపాధి లక్ష్యంగా పని చేస్తానని తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్‌లో అభయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో యువతీ యువకులకు ఉచిత టైలరింగ్, డ్రైవింగ్, బ్యూటిషన్, థెరపిస్ట్ తదితర చేతివృత్తులకు సంబంధించి వందలాదిమంది యువతీ యువకులకు శిక్షణ ప్రారంభించారు. అభయ ఫౌండేషన్ వారికి

ఎమ్మెల్యే తన మొదటి నెల జీతాన్ని విరాళంగా చెక్కు రూపంలో అల్లుడు ధర్మతేజ చేతుల మీదుగా అంద

జేశారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులకు 45 రోజులు పాటు ఉచిత వసతి భోజనంతో పాటు సబ్సిడీకి పరికరాలు అంద జేస్తామన్నారు. నియోజకవర్గంలోని ఆసక్తిగల యువ తీ, యువకులు ఎంత మంది వచ్చినా అభయ ఫౌండే షన్ వారు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలతో మరెన్నో ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని వారు తెలి పారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రెహమాన్, డిష్ మురళి పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలు జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-రాప్తాడు: ఈ నెల 19, 20వ తేదీలలో కళ్యాణదుర్గం పట్టణంలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేద్దామని ఏఐఎస్ఎఫ్ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి వంశీ పిలుపునిచ్చారు. మహాసభల పోస్టర్లను బుధవారం రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్లో విడుదల చేశారు. వంశీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు ఇచ్చిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ ఆశయాల సాధన కోసం ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. దేశ బడ్జెట్లో విద్యారంగానికి 10శాతం, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలన్నారు. అనంతపురం జిల్లా సెంట్రల్ యూనివర్సిటీ, పెట్రోలియం యూనివర్సిటీలకు నిధులు కేటాయించాలన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఉద్యోగ, ఉపాధి కల్పన ఊసేలేదన్నారు. రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పాతబడిన భవనాలకు నూతన భవనాలు నిర్మించి, పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు, విడుదల చేయాలన్నారు. జిల్లాలో అర్ధాంతరంగా నిలిచిపోయిన గురుకుల, కేజీబీవీ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల, విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు, మేరీ అరుణ, సుజాత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన లారీ డ్రైవర్ కుటుంబానికి యూనియన్ అండ

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంత టామోట్ మార్కెట్‌లో గత నెల 12న విద్యుత్ షాక్‌తో మృతి చెందిన యూపీకి చెందిన లారీ డ్రైవర్ అనిల్ సింగ్ కుటుంబానికి ఏఐటీయూసీ అను బంధ కొత్తూరు లారీ డ్రైవర్స్, క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ అండగా నిలిచింది. బుధవారం నగరంలోని యూనియన్ కార్యాలయంలో అనిల్ సింగ్ కుమా రుడుకు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని యూనియన్ నాయకులతో కలసి జిల్లా గౌరవ అధ్యక్షులు పి.నారాయణస్వామి అంద చేశారు. ఆయన మాట్లాడుతూ లారీ డ్రైవర్లు, క్లీనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటంతో పాటు ఆపదలో ఉన్న డ్రైవర్ల కుటుంబాలకు అండగా నిలవడంలోనూ లారీడ్రైవర్స్, క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ ముందుం టుందని తెలిపారు. గతంలోను ఇబ్బం దుల్లో ఉన్న అనేక మంది లారీ డ్రైవర్లు, క్లీనర్ల కుటుం బాలకు యూనియన్ తోడ్పాటు అందించిందని, భవిష్యత్తులో అండగా ఉంటుం దని నారాయణ స్వామి తెలియజేశారు. ఏఐటీయూసీ నగర అధ్యక్షులు చిరంజీవి, లారీ డ్రైవర్స్, క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి వి.క్రిష్ణుడు, అధ్యక్షులు వెంకటేసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీ, యూనియన్ నాయకులు రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎంపిక..

విశాలాంధ్ర - గుత్తి (గుంతకల్): ఏఐఎస్ఎఫ్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అనంతరం నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు వినోద్ వెంకట్ నాయక్, నియోజకవర్గ కోశాధికారి అఖిల్ కుమార్, అదే విధంగా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రోహిత్, శివమణిలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి.జగదీష్ నూతన నాయకత్వానికి సన్మానం చేశారు. సీపీఐ నియోజ కవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, యాదవ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 05, సెప్టెంబర్ 2024

వరద బాధితులకు విరాళాలు ఇవ్వండి : కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు జిల్లాలోని దాతలు ముందుకు రావాలని కలెక్టర్ టీఎస్ చేతన్ కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాల యంలో కలెక్టర్ మాట్లాడుతూ మానవతా దృక్పథం తో దాతలు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు పిలుపుమేరకు జిల్లాలోని దాతలు ముందుకు రావాలన్నారు. కోస్తా ప్రాంతంలో విపరీతమైన వరదల వల్ల అక్కడి ప్రజలు సర్వం కోల్పోయారని, వారి జీవితాలు కోలుకోలేని పరి స్థితి ఏర్పడింద న్నారు. ఇలాం టి విపత్కర పరిస్థితులలో సాటి మానవుల కోసం ఎవరికి వారు తమ వంతు సహాయ సహకారాలు అందించవలసిన అవసరం ఉందని కలెక్టర్ కోరారు. ఎస్బీఐ, సీఎం రిలీఫ్ ఫండ్ ఖాతా నెంబరు 38588079208 సెక్రటేరియట్ వెలగపూడి ఇలా ప్రతి బ్యాంకులోను ప్రభుత్వం నెంబర్లను ఏర్పాటు చేసిందన్నారు. దాతలు బ్యాంకు వారిని సంప్రదించి నగదు రూపంలో లేదా చెక్ రూపంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన వైద్య నారాయణ ధన్వంతరి ఉత్సవ కమిటీ

విశాలాంధ్ర-ధర్మవరం: ఏకగ్రీవంగా ఎన్నికైన వైద్య నారాయణ ధన్వంతరి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. స్థానిక పట్టణంలోని లక్ష్మి చెన్నకేశవపురం నందు నాయిబ్రాహ్మణ సోదరులు సమావేశమై ప్రతి సంవత్సరం ధన్వంతరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో కమిటీని ఎన్నుకున్నారు. శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులుగా వసులూరి శివ శంకర, కడియాల తిరుపతయ్య, అధ్యక్షులు బూరగ ధనుంజయ, ఉపాధ్యక్షులు కడియాల నారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శి తాడిమర్రి రామకృష్ణయ్య, ఉపకార్యదర్శి గొడ్డుమర్రి శ్రీనివాసులు, కోశాధికారి కొడవండ్లపల్లి జనార్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోనాపురం సాయిప్రసాద్‌ను, గౌరవ సలహాదారులుగా దామోదర్, మాల్యావంతం చలపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాడిమర్రి రాము, గొడ్డుమర్రి ఆనంద్, దేవరపల్లి శివయ్య, కొడవండ్లపల్లి శ్రీనివాసులు, కడియాల మహేష్, రెడ్డిపల్లి వెంకటరమణ, పెద్దకోట్ల బాల యోగా నంద పాల్గొన్నారు.

అనుమతులు ఉన్న వాహనాలనే వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: జీపీఎస్ కలిగి గనుల శాఖ వద్ద నమోదైన వాహనాలనే ఇసుక రవాణాకు అనుమతించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో గనుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గరుడ శాఖ అధికారి రామ్మోహన్, ఆర్డీఓ భాగ్యరేఖ, ధర్మవరం డీఎస్పీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక వినియోగదారుల బుకింగ్ రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. సాధారణ వినియోగదారులు సొంతంగా వాహనాలను పంపించ వచ్చన్నారు. బుకింగ్ సమయంలోనే వినియోగదారులు ప్రభుత్వం అనుమతించిన వాహనాలలో ఇసుకకు వెళతారా లేదా సొంత వాహనం తెచ్చు కుంటున్నారా అనే విషయం తెలపాల న్నారు. దూరాన్ని బట్టి జిల్లా స్థాయి ఇసుక పంపిణీ కమిటీ రవాణా చార్జీలు నిర్ణయిస్తారన్నారు. వాహనాలకు ఇసుక రవాణా వాహనం ఉన్న బ్యానర్ కట్టాలని సూచించారు. ప్రతిష్టాకు పాయింటు నందు పోలీస్ రెవిన్యూ మైన్స్ అధికారులు ఉండాలన్నారు. రాత్రి సమయంలో ఎలాంటి వాహనాలను అనుమతించ రాదన్నారు. చెక్ పోస్టులలో రవాణా వాహనాలను తనిఖీలు నిర్వహించాలన్నారు. రోజుకు 80 వాహనాలనే అనుమతించాలన్నారు. ఇసుక రవాణా చార్జీలు విని యోగదారులకు భారం కాకుండా చూడాలన్నారు. నిర్ణీత ధర కంటే అధికంగా ధర తీసుకుంటే కఠిన చర్యను తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీబీసీ డ్యాం ఈ ఈ రాజశేఖర్, జల వనరుల శాఖ ప్రతినిధి మల్లికార్జున, ఎస్.నాగరాజు, నరేష్, ధర్మవరం ఆర్డీవో వెంకట సాయి రెడ్డి, ఆర్డబ్ల్యూ ఎస్ఈ మల్లికార్జునప్ప, ఆర్టీవో కరుణ సాగర్ రెడ్డి, డీఎస్పీ, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకోసం ఈచ్ వన్.. హెల్ప్ వన్

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రస్తుతం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గంధం ధీరజ్ విజయవాడ ప్రాంత ప్రజలు వరదల్లో పడుతున్న కష్టాల గురించి గత మూడు రోజులనుండి మీడియాలో వస్తున్న వార్తల ద్వారా తన తోటి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్న ధీరజ్ వారికోసం తనవంతుగా ఏదోఒకటి చేయాలనే తలంపుతో బుధవారం తన కిడ్డీ బ్యాంకులో దాచుకుంటున్న నగదును ముఖ్య మంత్రి సహాయ నిధికి సర్కిల్ ఇన్స్పెక్టర్ బోయ శేఖర్ ద్వారా అందజేశారు. తనలా అందరూ స్పందిస్తూ ఈచ్ వన్ - హెల్ప్ వన్' నినాదంతో ముందుకు వెళితే ఎంతోమంది నిరాశ్రయులకు సహాయం చేయవచ్చని ధీరజ్ కోరారు. దీంతో సీఐ బోయ శేఖర్ విద్యార్థి ధీరజ్‌ను అభి నందించారు.

విద్యుత్ నియంత్రికకు.. మరమత్తులు చేసిన విద్యుత్ అధికారులు

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో స్థానిక కూర గాయల మార్కెట్ సమీ పంలో ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రికకు ఏర్పాటు చేసిన దిమ్మె కూలడానికి సిద్ధంగా ఉండడంతో 'కరెంట్ సార్లు కాస్త కనిక రించాలని' పట్టణ ప్రజలు కోరుతున్నారు. అనునిత్యం రద్దీగా ఉండే మార్కెట్‌కు వచ్చే పోయే వారితో రద్దీగా ఉండే ప్రాంతంలో ఎప్పుడో ఏర్పాటు చేసిన దిమ్మె ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు దిమ్మె దెబ్బతిని కూలడానికి సిద్ధంగా ఉందని, అర్ధరాత్రి జరగరానిది జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని పలువురు విద్యుత్ అధికారులపై పెదవి విరిస్తున్నారనే వార్తపై విద్యుత్ అధికారులు మరమ్మత్తులు చేపట్టారు.

వైసీపీ జిల్లా అధ్యక్షురాలుగా ఎంపిక

విశాలాంధ్ర-పెనుకొండ: వైసీపీ జిల్లా అధ్యక్షురాలిగా కేవీ ఉషాశ్రీ చరణ్‌ని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించినట్లు ఉత్తర్వులు వెలబడ్డాయి. ఉషశ్రీ చరణ్ 2019 నుంచి 2024 వరకు కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలం దించారు. రెండేళ్లపాటు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. అనంతరం నియోజకవర్గాల మార్పులు అభ్యర్థుల మార్పుల విషయంలో అధిష్టానం ఉషశ్రీ చరణ్ పెనుకొండ నియోజకవర్గం నుంచి పోటీ చేయాల్సి వచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇంతవరకు మహిళలను జిల్లా అధ్యక్షురాలిగా ఏ పార్టీ వారు సైతం ఎవరిని ఎంపిక చేయలేదు. ఈమెనే మొదటిసారిగా జిల్లా అధ్యక్షురాలుగా ఎంపిక చేశారు. అనంతపురం జిల్లా అధ్యక్షులుగా అనంత వెంకట్రామిరెడ్డిని ఎంపిక చేసినట్లు ఉత్తర్వులు వెలబడ్డాయి.

పాముకాటుతో టీడీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర-పెను కొండ: టీడీపీ కార్యకర్త, రైతు పాము కాటుతో మృత్యు వాత పడ్డారు. సోమందే పల్లి నల్గొండ్రా యనపల్లికి చెందిన రైతు రాంగోపాల్ (39) పశువులను తోలు కుని పొలానికి వెళ్లారు. పొలంలో పశువుల కోసం గడ్డికోస్తుండగా పాము కాటేసింది. రాంగోపాల్ మృతదేహం భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెను కొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకుని రాగా, అక్కడ భౌతికాయానికి పూలమాలవేసి టీడీపీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత భర్త, నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావులు అందజేశారు.

పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పేదలకు కంటి వెలుగు లు ప్రసాదించడమే మా లక్ష్యము అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్య దర్శి జయరాం, కోశాధి కారి బండి నాగేంద్ర, క్యాంపు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎన్టీఆర్ సర్కిల్లో గల నేత్రాలయ ఐ క్లినిక్ లో యువర్స్ ఫౌండేషన్, జిల్లా అందత్వ నివారణ సంస్థ జిల్లా వారి సౌజన్యంతో, నేత్రాలయ ఐ క్లినిక్ వారి సహకారం, పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప వారిచే ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటిపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, కంటిని నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కంటి ఆపరేషన్లను ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ కారుల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 45 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా ఖర్చుతో పాటు ఉచిత భోజనము వసతి, ఆపరేషన్ నిర్వహిస్తూ ఉచితంగా అద్దాలను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజా చారి, డా.బీవీ సుబ్బారావు, చాంద్ బాష, పోలా ప్రభాకర్, ఓవీ ప్రసాద్, గర్రె రమేష్ బాబు తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ 54వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ 54వ జన్మదిన వేడుకలను కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. బుధవారం సత్యమ్మ కూడలిలో ఈ వేడుకలను నిర్వ హించారు. సామకోటి ఆదినారాయణ భారీ గజమా లతో రత్నాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు ఈ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సాయి నగర్‌లో ఆ కాలనీవాసులు గంగాద్రి, సాయి ప్రసాద్ రత్నాకర్ జన్మదిన సందర్భంగా ఒక్కొక్కరు ఒక్కొక్క కేజీ కేక్‌ను తీసుకు వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బ్రాహ్మణపల్లిలో సత్యసాయి భక్తుడు సతీష్ నాయక్ కుటుంబ సభ్యులు ఆ గ్రామంలో ఉండే వృద్ధులకు వంద మందికి చేతి కర్రలు పంపిణీ చేసి రత్నాకర్ జన్మదిన సందర్భంగా అందరిచేత శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద కమ్మవారి పల్లికి చెందిన ఊరు వాకిలి సురేష్ పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ నెల 12న జేఆర్ సిల్క్ ఫ్యాక్టరీ వద్ద ధర్నాకి పిలుపు

విశాలాంధ్ర-ధర్మవరం: పవర్లూమ్స్‌కి వ్యతిరేకంగా స్థానిక నేతన్న విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్య క్షులు వెంకటస్వామి, చేనేత సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నంపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చట్టా రవి, పట్టణ కార్యదర్శి రవికుమార్ ఏఐటీ యూసీ నాయకులు రమణ మాట్లాడుతూ ధర్మవరం అంటే చేనేత పరిశ్రమకి పెట్టింది పేరు అని, అలాంటి చేనేత పరిశ్రమ నేడు తీవ్ర సంక్షేమంలోకి కూరుకు పోయిందన్నారు. ఈ చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి కూరుకు పోవడానికి ప్రధానమైన కారణం గత ప్రభుత్వంలో పాలకులు పవర్ లూమ్స్ మగ్గాలను విచ్చలవిడిగా ప్రోత్సహించి చేనేత కార్మికుల ఉపాధిపై దెబ్బ కొట్టారు అని తెలిపారు. 11 రకాల రిజర్వేషన్ చట్టం అమలులో ఉన్న వాటిని తుంగలో తొక్కి, విచ్చలవిడిగా చేనేత రకాలను మరమగ్గాలలో చేనేత రకాలను నేసి, చేనేత కార్మికుల ఉపాధి మీద తీవ్ర ప్రభావం చూపింద న్నారు. వీటిని అరికట్టాల్సిన ఎన్ఫోర్స్మెంట్ అధికా రులు మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి ధర్మవరం వచ్చి ఒకటి రెండు మగ్గాలపై కేసులు నమోదు చేస్తున్నారు తప్ప వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. చేనేత మంత్రి సవితమ్మ చేనేత మంత్రిగా బాధ్యతలు తీసుకొని మూడు నెలలు కావస్తు న్నా ఇంతవరకు ధర్మవరంలో పర్యటించ లేదని తెలిపారు. మరో మంత్రి సత్య కుమార్ ఎలక్షన్ ముందు ధర్మవరంలో పవర్ లూమ్స్ మగ్గాలను కట్టడి చేసి, చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తేస్తామని హామీ ఇచ్చారని ఇప్పటికైనా చేనేత మంత్రి సవితమ్మ, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ధర్మవరంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో చేనేత సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ బాబు, శ్రీధర్, శ్రీనివాసులు, ఓబులేసు, బాల రంగయ్య, సురేష్, చేనేత కార్మికులు పాల్గొన్నారు..

శిల్పగురు అవార్డు గ్రహీతకు సన్మానం చేసిన మంత్రి

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామా నికి చెందిన తోలుబొమ్మల కళా కారిణి దళవాయి శివమ్మను శిల్ప గురు జాతీయ అవార్డు దక్కడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి ఆదేశాలతో కార్యాల సిబ్బంది నిమ్మలకుంట గ్రామంలోని ఆమె ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా, మంత్రి తరపున హరీష్, మల్లికార్జున షీల్డు అందజేసి, జాతీయ అవార్డు రావడం సంతోషకరమని ఈ అవార్డు అందడం తోలు బొమ్మల కళాకారులకు, ముఖ్యంగా రాయలసీమ కళాకారులకు గర్వకారణమని తెలిపారు. ఇలాంటి కళలను కాపాడుకునేందుకు ఆమె చేస్తున్న సేవలను అభినందిస్తూ శివమ్మలాంటి వారి స్ఫూర్తితో యువత ప్రాచీన కళలను కాపాడుకునే చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి, డి.చెర్లోపల్లి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ వాణి బ్లో సమ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, పుస్త కాలు పంపిణీ చేశారు. సోమ వారం పుట్టపర్తి మండల పరిధి లోని ప్రశాంతి గ్రామం ప్రాథ మిక పాఠశాలలో అమెరికాకు చెందిన కమలా మమ్మద్, సహ కారంతో 70 మంది విద్యార్థు లకు, పుస్తకాలు, పెన్నులు, పలకలు, జామెట్రీ బాక్సులు, తదితర విద్యా సామాగ్రితో పాటు, చాక్లెట్లు, బిస్కెట్లు, అరటి పళ్ళు, సత్య సాయి విభూది, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యురాలు శ్రీ వాణి మాట్లాడుతూ విద్యార్థులకు పరిసరాలను పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, మంచి నడవడికల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో వేపా, నేరేడు, పండ్ల మొక్కలు, పూల మొక్కలను, నాటారు. విద్యార్థులకు ఆంగ్ల భాష పై ప్రావీణ్యం కల్పించడానికి స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, సంస్థ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లలిత జవహర్లాల్, శ్రీ వాణి శ్రీనివాస్, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రజలు పాటించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ట్రాఫిక్ నియ మ నిబంధనలు తప్పక పాటించి నప్పుడే ప్రమా దాలు జరుగవని నూతన ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.వెంక టరాముడు తెలిపారు. ఈ సందర్భం గా వారు ధర్మ వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పదవీ బాధ్యతలను చేప ట్టారు. అనంతరం వారు మాట్లా డుతూ తాను పుట్టపర్తి మహిళ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీగా ధర్మవరం ట్రాఫిక్ ఎస్ఐగా అటాచ్మెంట్‌గా ఉన్నతాధికారులు ఆదే శాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. పోలీస్ స్టేషన్లోని ఉద్యోగుల సమన్వ యంతో ట్రాఫిక్ ను నియంత్రణ చేస్తానని తెలిపారు. సీటు బెల్టు, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, సెల్ఫోన్తో డ్రైవింగ్ చేయరాదని, మైనారిటీ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారందరికా జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు.

పౌష్టికాహారం ముద్దు.. జంక్ ఫుడ్ వద్దు

విశాలాంధ్ర- పెనుకొండ: పౌష్టి కాహారం సరైన రీతిలో భుజిం చటం వల్ల రక్తహీనత దరి చేరదని, గర్భిణీ, బాలింతలు అందు బాటులో దొరికే పోషక ఆహారాన్ని భుజించి ఆరోగ్యంగా ఉండాలని పెను కొండ సీడీపీవో శాంతలక్ష్మి అన్నారు. బుధ వారం పెనుకొండ, రొద్దం పరిధిలోని పెనుకొండ, ఎగువగడ్డ, రెడ్డివారి వేప మాను, చంద్రగిరి, గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార మహో త్సవాలు నిర్వహించారు. ఐదేళ్ల లోపలున్న చిన్నారులకు జంక్ ఫుడ్స్ పెట్ట కూడదని, కేవలం కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు చిరుధాన్యాలు, విరివిగా వాడాలని శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

అంతర్రాష్ట్ర గంజాయి ముఠా సభ్యులు అరెస్టు

విశాలాంధ్ర - హిందూపురం: అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా సభ్యులు గంజాయి విక్రయి స్తుండగా, వారి వద్ద నుంచి 7 కేజీలు గంజాయితో పాటు ఐదుగురిని అరెస్టు చేసి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం మీడియా సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పీ, డీఎస్పీతో కలిసి వివరాలు వెల్లడించారు. జిల్లాలో గంజాయి పూర్తిగా నిర్మూలించే విధంగా చర్యలు చేపట్టడమే గాక, గంజాయి విక్రయ దారులపై ఉక్కు పాదం మోపుతామని ఎస్పీ హెచ్చ రించారు. హిందూపురము రూరల్ మండలం, గోళ్ళాపురం ఇండస్ట్రియల్ ఏరియాలో అక్రమంగా గంజాయి సరఫరాతోపాటు, అమ్ముతున్నారనే సమా చారంతో జిల్లా ఏఎస్పీ అడ్మిన్ అర్ల శ్రీనివాసులు, పర్యవేక్షణలో హిందూపురము డీఎస్పీ కేవీ మహేష్ ఆధ్వర్యంలో హిందూపురం రూరల్ ఇన్స్పెక్టర్ సి.ఆంజనేయులు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గంజాయి విక్రయిస్తున్న ఐదు గురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను, ఏడు కేజీలు గంజాయి పట్టుకోవడంతోపాటు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసు నేపథ్యంలో కీలకంగా వ్యవహరించిన సీఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది సునీల్, సత్యనారాయణ, రంగ స్వామి, రాము ను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో సీఐలు రాజగోపాల్ నాయుడు, కె.జనార్ధన సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులందరూ అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులందరూ చట్టంపై తప్పని సరిగా అవగాహన పెల్చుకున్నప్పుడే తగిన న్యాయం జరుగుతుందని ఐసీడీస్ పీడీ నాగమల్లేశ్వరి, ముఖ్య అతిథి రుక్య బేగం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పలు చట్టాలపై వారు అవగాహన కల్పిస్తూ, పలు వివరాలను తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ లీగల్ లెక్సిరేషన్, పోష్కో యాక్ట్, డివియాక్ట్, ఫోక్ షో యాక్ట్‌లను తెలిపారు. అనంతరం విద్యార్థినీలతో నేరుగా మాట్లాడుతూ వారికి ఉన్న పది సమస్యలను వినడం జరిగిందని తెలిపారు. తదుపరి ఆ సమస్యలకు పరిష్కారం చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విమెన్ కమిషనర్ ఝాన్సీ, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బాల స్వామి, పారామెడికల్ సిబ్బంది రమా జ్యోతి, కౌన్సిలర్ కరిష్మా పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట్ల పల్లి జగనన్న కాలనీలో ఆక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన జగనన్న కాలనీలో పర్యటించి అక్కడ జరుగుతున్న అక్రమ కట్టడాలపై పేదలకు ఇచ్చిన సెంటు భూములపై కొంతమంది గుత్తేదారులు ఆక్రమించుకొని నిర్మించుకుంటున్న కట్టడాలు ఎవరెవరు నిర్మిస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

// సంక్షిప్త సమాచారం //

నేడు మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర-కొత్త చెరువు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ గాయత్రి అధ్యక్షత మండల సర్వసభ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బారాన్ సాహెబ్ తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, మండలంలోని పలు సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. మండల ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొని ఆయన కోరారు.

నేడు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుట్టపర్తి మండలం జగరాశి పల్లి వద్ద ఉన్న మంగళకర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆవరణంలో జిల్లా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని డీఈవో మీనాక్షి తెలిపారు. ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలోనే ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

సీఐ ఆఫీస్‌లో చోరికి పాల్పడిన దొంగ అరెస్టు

విశాలాంధ్ర- నల్లమాడ: స్థానిక సీఐ సర్కిల్ కార్యాలయంలో గత నెల 20న నిర్వహించిన కంప్యూటర్‌ను దొంగిలించిన విషయం విధితమే. బుధవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్ నందు సంచరిస్తున్న సాయి కుమార్‌ను అరెస్టు చేసినట్లు సీఐ నరేంద్ర రెడ్డి విలేకరులకు తెలిపారు. సీఐ మాట్లాడుతూ గత నెలలో సీఐ కార్యాలయంలో కంప్యూటర్‌ను దొంగిలించిన వారిపై నిఘా పెట్టామని చెప్పారు. అమడగూరు మండలం ఎస్ఐ వెంకటరాముడు, (వెంకి) పోలీసు సిబ్బంది నింది తున్ని అరెస్టు చేశారన్నారు. నిందితున్ని అరెస్టు చేసి, కేసు నమోదు చేసి, పుట్టపర్తి కోర్టుకు తరలించామన్నారు.

ప్రతి మొక్కకు ఎరువు తప్పనిసరి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి మొక్కకు ఎరువు తప్పనిసరి అని ఎంపీడీవో అబ్దుల్ నబీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని మల్లా కాలువ గ్రామంలో గల రవీంద్రారెడ్డి పొలం నందు గుంతలు తవ్వి, మామిడి మొక్కలను నాటడం జరిగింది. తదుపరి వారు మాట్లాడుతూ మంచి మొక్కలను ఎంపిక చేసుకొని త్రవ్విన గుంతలలో ఎరువులు వేసి నింపితే మొక్కలు త్వరగా పెంపకం జరుగుతుందని తెలిపారు. మూడేళ్ల పాటు ప్రభుత్వం నుండి ఉపాధి హామీ పథకం ద్వారా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి, టీఏ చంద్రకళ, సీనియర్ మేట్ రవి, గ్రామ రైతులు కూలీలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఖరీఫ్ 2024 సంవత్సరమునకు సంబంధించి వర్షాభావ పరిస్థితులకు పంట పెట్టని రైతుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం 80 శాతము సబ్సిడీ క్రింద ఉలవలు, పెసలు, అలసందలు విత్త నాలను పంపిణీ చేయాలని నిర్ణయించిందని మండల వ్యవసాయ అధి కారి ముస్తాప్ప తెలిపారు. రైతులు ప్రస్తుత సీజన్ నందు ఎటువంటి పంట వేయని రైతులు ప్రత్యామ్నాయ విత్తనము కొరకు సంబంధిత రైతుసేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. 80 శాతం సబ్సిడీ పోను రైతులు చెల్లించవలసిన ధర ఉలవలు 10 కేజీలు రూ.174, పెసలు 4 కేజీలు రూ.104, అలసందలు 10 కేజీలు రూ.226 చెల్లించాలన్నారు. ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసిన పంట లను ఈపంట నందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు.

మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని కోర్టులో ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలకు నిర్వహిస్తున్నట్లు చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ ఎ.గీతావాణి తెలిపారు. ఏపీ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి ఆదేశాలు ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షి దారులు, పోలీసులు, న్యాయవాదులు, బ్యాంకు రుణం పెండింగ్ ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ లోక అదాలతో రాజీకాదగ్గ సివిల్ క్రిమినల్‌తో పాటు ఇతర కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమని తెలి పారు. పోలీసులు, న్యాయవాదులు, కక్షిదారులు ఈ లోక్ అదాలతో విజయవంతం అయ్యేవిధంగా సహకరించాలని తెలిపారు.

ఎఫ్‌పీ షాపును ప్రారంభించిన జెడ్పీటీసీ

విశాలాంధ్ర - అగళి: మండల పరిధిలోని ఎచ్‌డీ హళ్లి గ్రామంలో బుధవారం ఎఫ్‌పీ షాప్‌ను జడ్పీటీసీ ఉమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఉమేష్ మాట్లాడుతూ చౌక ధాన్యపు డిపో పరిధిలోని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరు కులను సక్రమంగా అందించి డిపోకు మంచి పేరు తీసుకురావాలని డీలర్‌కు సూచించారు. సెప్టెంబర్ కోట నుంచి కార్డుదారులకు ప్రభు త్వం చక్కరను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉమేష్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కొత్త చెరువులో మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర-కొత్త చెరువు: మండల కేంద్రంలో సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ రత్నాకర్ 54వ జన్మదిన వేడుకలు సందర్భంగా 2 వేల మొక్కలు మానవ హక్కుల సంఘం నాయకులు భాస్కర్నాయుడు, యోగా గురు వు రాఘవేంద్ర రాజుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి సత్యసాయి బాబా అన్నకుమారుడైన రత్నాకర్ 54వ జన్మదిన వేడుక సందర్భంగా కొత్తచెరువు మండల కేంద్రంలో ప్రజలందరికీ వివిధ రకాల పండ్ల మొక్కలను ప్రజలకు అందించామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలలో 20 లక్షల మహా వృక్షాలను నరకకుండా కాపాడామని తెలిపారు. 5 లక్షల మొక్కలను ఉభయ జిల్లాల్లో నాటించామని, కొన్ని లక్షల మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రకృతిపై అవగాహన సదస్సులు కల్పించామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడడానికి నడుం బిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు రాఘ వేంద్ర రాజు, సౌత్ ఇండియన్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి,స్టేట్ ఆర్గనై జింగ్ సెక్రటరీ గంగాధర్, గఫర్, రామకృష్ణయ్య, నాగేంద్ర, సభ్యులు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 5, సెప్టెంబరు 2024

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- దోమల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి
- జోనల్ మలేరియా అధికారి

విశాలాంధ్ర-అనంతపురం: కడప 4వ జోన్ మలేరియా అధికారి డాక్టర్ కె.లక్ష్మనాయక్ అనంతపురం క్షేత్ర పర్యటనకు బుధవారం రావడం జరిగింది. మొదట ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని మలేరియా విభాగంలో జరుగుతున్న మలేరియా సబ్ యూనిట్ అధికారుల నెలవారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాల సీజన్లో మలేరియా, డెంగీ, చికెన్ గున్యా తదితర దోమల వల్ల వచ్చే జ్వరాల నియంత్రణకు పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల వలన వచ్చే జబ్బుల గురించి సరియైన అవగాహన ప్రజలలో వచ్చినప్పుడే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, అందుకు ఆరోగ్య సిబ్బంది విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం నగరంలోని లక్ష్మీ నగర్ లో క్షేత్రస్థాయిలో లార్వా డెన్సిటీని పర్యవేక్షించారు. లార్వా కనిపించిన ఎప్పటికప్పుడు నీటి వనరులను శుభ్రపరచుకొని వాటిపై సరి అయిన మూతలు ఉంచుకొని నీటి వనరులను వస్త్రముతో పూర్తిగా కప్పి ఉంచుకోవాలని, దోమలు పుట్టకుండా కుట్టకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడప జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ త్యాగరాజు, జిల్లా మలేరియా అధికారి ఓబులు, మునిసిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ విష్ణుమూర్తి, సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి నిత్య పూజయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సూపర్వైజర్స్ నూర్ భాష,శ్రీధర్ మూర్తి, ఆరోగ్య కార్యదర్శి నాగ మల్లమ్మ, ఆశ రామాంజనమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎస్‌టీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి

▸ **ఎస్కె యునివర్సిటీ వీసీకి వినతిపత్రం అందచేసిన విద్యార్థి సంఘం నాయకులు**

ఎస్కే వైస్ ఛాన్సలర్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

విశాలాంధ్ర-కదిరి: ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్మితపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు ఎస్కె యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వినతి పత్రాన్ని అందచేశారు. 2019 నుండి 2024 వరకు కళాశాలకు ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి, వాటిని వేటికి వినియోగించారనే వాటిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్‌పీ జిల్లా అధ్యక్షులు నరసింహ, పీఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ ఆలం, ఏఐఎస్ఓ జిల్లా కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా నిధులు వచ్చినా మరమత్తులు, అభివృద్ధి పనులు చేయకుండా కళాశాల అభివృద్ధి గాలికి వదిలేసారని మండిపడ్డారు. రెండు నెలలక్రితం నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని అడిగితే నిధులు లేవని, సమాచారం అడిగితే విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు పెడతామని బెదిరించడం దారుణమన్నారు. నిధులు లేవని చెప్పి మొన్నటికి మొన్న 15 ఏసీలు ఎందుకు కొనాల్సి వచ్చిందని తెచ్చారు. కళాశాలకు ప్రభుత్వ నిర్ణయించిన రంగులు కాకుండా ఎందుకు సొంతంగా వేరే రంగులు వేయించారని, కళాశాలలోని విద్యార్థులను సొంత పనులకు ఉపయోగించు కోవడం వంటివి ఎలా చేస్తారన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం...

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండల కొనకొండ్ల గ్రామంలో ఉన్న జ్యోతిరావు పూలే ప్రభుత్వ బీసీ బాలుర గురుకులం విద్యాలయం విద్యార్థులకు, కొనకొండ్ల సిహెచ్సి ఆసుపత్రిలో బాలింతలకు, గర్భవ తులకు పౌష్టిక ఆహారంపై బుధవారం అవగాహన కల్పించారు. పౌష్టికా హార మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వజ్రకరూరు పీహెచ్‌సీ వైద్యాధికారి తేజస్వి, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్‌లు సుశీలమ్మ మాట్లాడుతూ మాంసపు కృతులు విటమినులు, ఖనిజ లవణములు వంటి అనేక పోషక పదా ర్థాలు తగిన నిష్పత్తిలో లభిస్తేనే మనిషి ఆరోగ్యంగాను, ఉత్సాహంగాను ఉంటాడన్నారు.

ఘనంగా పౌష్టికాహార మహోత్సవం

విశాలాంధ్ర-పామిడి : పౌష్టికాహారంతో ఆరోగ్యం లభిస్తుందని అంగన్‌వాడీ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ అన్నారు. బుధవారం పామిడి మండలం వి.కొండాపురం సచివాలయంలో పౌష్టికాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య అవగాహన కల్పించారు. పౌష్టికాహారంతోనే బిడ్డ ఎదుగుదల, ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. ఎక్కువగా ఆకుకూరలు, ఉడకబెట్టిన కోడిగుడ్లు, చిక్కి వంటి పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, మహిళా పోలీస్ పద్మ, అంగన్వాడీవర్కర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- ఓడీసీ రూరల్: పౌష్టికాహార ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి అన్నారు. బుధవారం ఉగ్గిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలుతో పౌష్టిక ఆహార మహోత్సవాలలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో పౌష్టిక ఆహారం ఎంతో కీలకమన్నారు. గర్భిణీలు,బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. పిల్లలకు తప్పనిసరిగా పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలు, లక్ష్మి, షమీం, పార్వతమ్మ,శ్యామలమ్మ,, వెంకట నరసమ్మ, సుకన్య, సునంద,ఎం శ్యామలమ్మ, ఇందిరమ్మ, పి.సుకన్య, పాల్గొన్నారు.

పోషక మహో కార్యక్రమం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: డి.హీరేహాళ్ గ్రామంలో పోషక మహా కార్యక్రమం డి.హీరేహాళ్-7 అంగన్వాడీ కేంద్రం నందు పోషక మహా కార్యక్రమం జరిగినది. ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్న మాట్లాడుతూ పోషకాహారం గురించి దాని విలువల గురించి, అంగన్వాడీలో ఇచ్చే పోషక ఆహారం గురించి గర్భవతులకు, బాలింతలకు, పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రమీల ఝాన్సీ, జయ భాగ్యవతి బాయి పాల్గొన్నారు.

పౌష్టికాహారం ముద్దు.. జంక్ ఫుడ్ వద్దు

విశాలాంధ్ర- పెనుకొండ: గర్భిణీ, బాలింతలు అందుబాటులో దొరికే పోషక ఆహారాన్ని భుజించి ఆరోగ్యంగా ఉండాలని పెనుకొండ సీడీపీవో శాంతలక్ష్మి అన్నారు. బుధవారం పెనుకొండ, రోద్దం పరిధిలోని పెనుకొండ, ఎగువగడ్డ, రెడ్డివారి వేపమాను, చంద్రగిరి, గొల్లపల్లి అంగన్వాడ కేంద్రాల్లో పోషకాహార మహోత్సవాలు నిర్వహించారు. ఐదేళ్ల లోపలున్న చిన్నారులకు జంక్ ఫుడ్స్ పెట్టకూడదని, కేవలం కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు చిరుధాన్యాలు, విరివిగా వాడాలని శారీరక మానసిక ఆరోగ్యానికి అది ఎంతో తోడ్పడుతుందని హితవు పలికారు. సూపర్వైజర్ పుష్ప, ఎర్రమ్మ, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోండి

▸ **నిమజ్జనానికి భద్రతాపరంగా పటిష్ఠ చర్యలు తీసుకుంటాం**
▸ **పీస్ కమిటీలు పోలీసు వారి నియమనిబంధనలు తప్పక పాటించాలి**
▸ **హిందూపురం అంటే శాంతిపురంగా నిలపాలి**

పీస్ కమిటీలతో సమావేశం నిర్వహించిన ఎస్పీ

విశాలాంధ్ర-హిందూపురం: వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా అందరూ సహకరించాలని ఎస్పీ వి.రత్న సూచించారు. బుధవారం పట్టణంలోని కేవీఆర్ ఫంక్షన్ హాల్లో అన్ని మతాల పీస్ కమిటీ సభ్యులు వినాయక చవితి ఏర్పాట్ల నిర్వాహకులు, పుర ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో జిల్లా ఎస్పీ వేడుకలపై సమావేశం నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలను, ఏర్పాట్లు, నిమజ్జనం సమయంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై డీఎస్పీ కె వి. మహేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, వినాయక చవితి వేడుకలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని, మన దేశ సంస్కృతి ఎంతో గొప్పదని, అన్ని మతాలవారు కలిసి ఉండే దేశం, మన భారత దేశమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్పి సిఐ, బాలసుబ్రమణ్యం రెడ్డి, సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, కరీం, కె.జనార్ధన, అన్ని మతాల పీస్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోండి

విశాలాంధ్ర-యాడికి: వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ఈరన్న అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సీఐ ఈరన్న యాడికి పట్టణంలో వినాయక చవితి పండుగ ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయు వారితో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఎత్తు పరిమితికిమించి ఏర్పాటు చేయకూడదన్నారు. వినాయక మండపాల దగ్గర భక్తి పాటలు మాత్రమే పెట్టుకోవాలని, డాన్సులు వేయకూడదన్నారు.

మండపాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-పామిడి: వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి సూచించారు. బుధవారం మండపాల ఏర్పాటుపై వినాయక కమిటీ సభ్యులతో తిరుమల ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు వివాదాస్పద స్థలాలు, ట్రాఫిక్ అంతరాయం కలిగించే స్థలాలను ఎంచుకోరాదన్నారు. మండపాల వద్ద నిర్వాహకులే తగిన భద్రత చూసుకోవాలన్నారు. బలవంతపు వసూళ్లకు పాల్పడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ లక్ష్మీనారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ మధుసూదన్, ఈఓఆర్డీ శశికళ, కానిస్టేబుల్, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాలు సేకరణ

విశాలాంధ్ర-ఉరవకొండ: విజయవాడలో వరదలలో చిక్కుకున్న వారిని ఆదుకోవడానికి ఉరవకొండ మండల కేంద్రంలో బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు నిధులు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్ధార్థ మాట్లాడుతూ వరదల్లో చిక్కుపోయిన తోటి మిత్రుల కోసం నిధులు సేకరణ చేపట్టామని తెలిపారు. దాతలు పెద్ద ఎత్తున సహకరించాలన్నారు.

సీఐ వీరన్నకు సన్మానం..

విశాలాంధ్ర-పామిడి : అఖిల బారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పామిడికి చెందిన మనవల ఆంజనేయులు ఆధ్వర్యంలో యాడికి మండల కమిటీ సీఐ వీరన్నకు బుధవారం స్టేషన్ పరిధిలో పూల మాలలు వేసి శాలువాతో సత్కరించారు. జాతీయ అధ్యక్షుడు మనవల ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలోని బడుగు బలహీన వర్గా లకు అన్యాయం జరగకుండా న్యాయం జరిగేటట్లు చూడాలని, వారిని కాపాడే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పట్ల ప్రత్యేక చొరవ చూపాలని విన్నవించారు. కార్యక్రమంలో యాడికి మండలానికి చెందిన ఆసంఘం నాయకులు బాలాజీ, కుల్లాయప్ప, గిరి, కార్తీక్, నాగరాజు, మురళి, బాబు శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులకు ఎంపికైన జేఎన్టీయూ ఆచార్యులు..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతి విశ్వవిద్యాలయంలో బోధన రంగంలో విస్తృత సేవలు, విద్యార్థుల ప్రగతికి కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను గురువారం ఎన్టీఆర్ ఆడిటోరియంలో ప్రధానం చేయనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన ఆచార్యులు, ప్రో.ఎస్.కృష్ణయ్య, రిజిస్ట్రార్, సివిల్ ఇంజనీరింగ్, వి.సుమలత, ఈసీఈ కె.త్యాగరాజన్ ఫిజిక్స్, కె.జయ లక్ష్మి మ్యాథమెటిక్స్, ఎం.కళ్యాణ్‌కుమార్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్యులకు వీసీ ఆచార్య సుదర్శన్‌రావు అందజేయమన్నారు.

పేదలకు సక్రమంగా నిత్యావసర సరుకులు అందించండి..

విశాలాంధ్ర-ఓడీసీ రూరల్: నిరుపేదలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను సక్రమంగా అందించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు డీలర్లకు సూచించారు. బుధవారం డబురువారిపల్లి గ్రామంలో డీలర్ సునీత ప్రభుత్వ సౌకదాన్యపు డిపో కేంద్రాన్ని వారు ప్రారంభించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఉచితంగా నిత్యావసర సరుకులను అందజేస్తుందన్నారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే నిత్యవసర సరుకులు పక్కదారిపడితే డీలర్ షిప్పులు రద్దుచేసి, చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పేదలకు బియ్యం, జొన్నలు, చక్కెర వంటి నిత్యావసర సరుకులు వారే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాహశీల్దార్ రంగనాయకులు, టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర, జెడ్పీటీసీ మాజీ సభ్యులు పిట్టా ఓబుల రెడ్డి, నాయకులు తుమ్మల మహబూబ్ బాష, కర్ణాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, జరిపిటి అంజనప్ప, జౌలి బాబా, శివారెడ్డి, అబ్లూ, సుధాకర్ రెడ్డి, కంచి సురేష్, సుధాకర్, ఉత్తప్ప, శ్రీనివాసులు, జాకీర్, రామాంజనేయులు, గంగాధర్, లక్ష్మీనారాయణ, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త చెరువులో మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర-కొత్త చెరువు: మండల కేంద్రంలో సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ రత్నాకర్ 54వ జన్మదిన వేడుకలు సందర్భంగా 2 వేల మొక్కలు మానవ హక్కుల సంఘం నాయకులు భాస్కర్నాయుడు, యోగా గురువు రాఘవేంద్ర రాజుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. బాబా అన్నకుమారుడైన రత్నాకర్ 54వ జన్మదిన వేడుక సందర్భంగా కొత్తచెరువు మండల కేంద్రంలో ప్రజలందరికీ వివిధ రకాల పండ్ల మొక్కలను ప్రజలకు అందించామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 20 లక్షల మహా వృక్షాలను నరకకుండా కాపాడామని తెలిపారు. 5 లక్షల మొక్కలను ఉభయ జిల్లాల్లో నాటించామని, కొన్ని లక్షల మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రకృతిపై అవగాహన సదస్సులు కల్పించామన్నారు. కార్యక్రమంలో యోగా గురువు రాఘవేంద్ర రాజు, సౌత్ ఇండియన్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధర్, గఫర్, రామకృష్ణయ్య, నాగేంద్ర, సభ్యులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గుత్తి: చెట్నేపల్లి అంగనవాడి కేంద్రాన్ని బుధవారం అంగన్వాడీ సూపర్వైజర్ నాగేశ్వరి తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల హాజరు పట్టికను, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం కిషోర బాలికలకు, గర్భిణీలకు స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా రక్తహీనతపై అవగాహన కలిగించారు. సూపర్వైజర్ నాగేశ్వరి మాట్లాడుతూ రక్తహీనత పోవాలంటే ప్రతిరోజు ఆకుకూరలు, పాలుగుడ్లు తీసుకోవాలని సూచించారు

ప్రతి కుటుంబంలో విద్య, ఆరోగ్యం పెంపుదల

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రతి కుటుంబంలో విద్య, ఆరోగ్యం పెంపుదల చేయడమే డీఆర్డీఏ లక్ష్యమని ఫైనాన్స్ డీపీఎం సత్యనారాయణ అన్నారు. మండల జ్యోతి మండల సమాఖ్య 20వ వార్షిక మహాసభను బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా గత సంవత్సరం వార్షిక మహాసభలో తీర్మానించిన అంశాలపై సమీక్ష చేశారు. 2023-24 సంవత్సరం ఆడిట్ నివేదికను సమర్పించి ఆమోదించారు. 2024-25 సంవత్సరం భవిష్యత్తు ప్రణాళికతోపాటు ప్రతి సభ్యురాలికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం, ప్రతి సభ్యురాలితో రెండు లేదా మూడు రకాల జీవనోపాదులు ఏర్పాటు చేయించి ఆర్థిక సాధికారతకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో చేయూత డీపీఎం ఎం.సత్యనారాయణ, ఏజీఎం హనుమేష్ బాబు, ఏరియా కోఆర్డినేటర్ మద్దిలేటి, ఏపీఎం బోయ నల్లప్ప, ఎల్‌సీ మల్లికార్జున, సీసీలు, అకౌంటెంట్, అకౌంటెంట్, వీఓ, వీఓఎలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-అగళి : చిరుధాన్యాల వాడకంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, అంగన్వాడీ కార్యకర్త సి.తిమ్మక్క తెలిపారు. మండల పరిధిలోని రామనహళ్ళి పంచాయితీలోని కసాపురం అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లీలావతి ఆదేశాలతో పౌష్టికాహారవారోత్సవాల్లో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమాం నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలపై గర్భావతులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, అవగాహన కలిగి ఉండాలన్నారు. తృణధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు, జొన్నలు, కొర్రలు, సజ్జలు, ఉలవలు, ఆరకులు, ఆకు కూరలు, కూరగాయలు, తినడం వల్ల అనారోగ్యాలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకురాలు లక్ష్మమ్మ, పాఠశాల విద్యార్థులు, చిన్నారులు, చిన్నారుల తల్లులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

-ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్న

విశాలాంధ్ర-రాప్తాడు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్న సూచించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం గొందిరెడ్డిపల్లి సచివాలయంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగరత్న మాట్లాడుతూ ఈ 15 రోజులు ప్రతి అంగన్వాడీ కేంద్రం వద్ద ప్రతిరోజు గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు, పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి తెలియజేయాలన్నారు. పిల్లల్లో మేధాశక్తి, చురుకుదనం పెంపొందించేలా ఆటపాటలతో కూడిన విద్య, ఆహారపు అలవాట్లు పెంపొందించేలా కృషి చేయాలన్నారు.

ఘనంగా ఆర్‌జే రత్నాకర్ జన్మదిన వేడుకలు...

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్య సాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ 54వ జన్మదిన వేడుకలను కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. బుధవారం సత్యమ్మ కూడలిలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ భారీ గజమాలతో రత్నాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు ఈ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సాయి నగర్‌లో ఆ కాలనీవాసులు గంగాద్రి, సాయి ప్రసాద్ రత్నాకర్ జన్మదిన సందర్భంగా ఒక్కొక్కరు ఒక్కొక్క కేజీ కేక్‌ను తీసుకువెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో సత్యసాయి భక్తుడు సతీష్ నాయక్ కుటుంబ సభ్యులు ఆ గ్రామంలో ఉండే వృద్ధులకు దాదాపు వంద మందికి చేతి కర్రలు పంపిణీ చేసి రత్నాకర్ జన్మదిన సందర్భంగా అందరిచేత శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలోని పెద్ద కమ్మవారి పల్లికి చెందిన ఊరు వాకిలి సురేష్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.